విజయలక్ష్మి పిక్చర్స్
విజయసింహా
దర్శకత్వం . బి. విఠలాచార్య
రాజశ్రీ
రిలీజ్
BAKTHA

## తారాగణం

కాంతారావు — రాజనాల

బాలకృష్ణ — సత్యనారాయణ

కె. వి. యస్. శర్మ. — లంక సత్యం

మోతుకూరి సత్యం — రామచంద్రరావు

మహంకాళి వెంకయ్య — వేలంగి

కృష్ణమూర్తి — రఘురాం

బాబు — బేబి సుమ

తదితరులు

★

యస్. వరలక్ష్మి — రాజశ్రీ

యల్. విజయలక్ష్మి — గీతాంజలి

బాలామణి

★ ★

ప్లేబ్యాక్ :-

సుశీల, పి. బి. శ్రీనివాస్, జానకి, యల్. ఆర్. ఈశ్వరి

★ ★ ★

# విజయసింహ

## కథా సంగ్రహం

స్వలాభంకోసం ఎంతటి ఘాతుకానికైనా వెనుదీయని ఈస్వార్థపరుల సమాజంలో స్వంత లాభం కొంత మానుకొని పరుల మేలుకు పాటుబడే సజ్జనుడు నూటికో కోటికో ఒక్కడుంటాడు. గుణశీల సాహసాలలో గాంభీర్య ధైర్యాలలో నిజంగా కోటికొక్కడే అయిన విజయసింహుని విప్లవగాథే "విజయసింహ".

"నేను-నా బిడ్డ-నా వంశం-ఆకల్పాంతం ఐశ్వర్యంతో వర్ధిల్లాలి". భూమిపై పుట్టిన ప్రతి ప్రాణికి ఈ మమత సహజమైనది. ఈ మమకారం పెరిగితే హృదయ వైశాల్యం తరుగుతుంది. వ్యక్తి స్వార్థం ముదురుతుంది. అలాంటి వ్యక్తి స్వార్థానికి లోనైంది గనుకనే "మాయాదేవి" కేవల ధర్మమూర్తి అయిన ధీరసింహ మహారాజుకే ద్రోహం చేసింది. తల్లిలేని పసికందు-యువరాజును పెంచమని మహారాజు అప్పజెప్పితే. తనకన్న కుమారుణ్ణి సార్వభౌముణ్ణి చేయాలనే దురాశకొద్దీ ప్రతాప్‌ను యువరాజుగా చలామణి చేసింది. నిజమైన యువరాజువిజయుణ్ణి తన బిడ్డగా పెంచింది.

అనర్హుణ్ణి అందలమెక్కించినందుకు ఫలితం — ప్రతాప్ పెరిగి పెరిగి ప్రజలపాలిటి ధూమకేతువయ్యాడు. ఎందరు కన్యామణుల జీవిత పుష్పాలను నిర్దాక్షిణ్యంగా నలిపివేశాడో, ఎందరు మాతృమూర్తుల హృదయాలను ఉసురుపెట్టాడో, ప్రతాప్ రాక్షసకృత్యాలు రక్కెస పొదల్లా రాజ్యమంతటా అలుముకున్నై. వద్దని మందలించినందుకు మహారాజునే కారాగా

రంలో వేశాడు. పట్టాభిషిక్తు డయ్యాడని పరమానందంతో వచ్చిన తల్లినే అవమానించాడు. చివరకు విజయుడికోసమే పెరిగి పెద్దదైన అడవిమల్లెవంటి "గౌరి" మానప్రాణాలను బలిగొన్నాడు.

అన్నార్తుల ఆక్రందనలతో, పీడిత ప్రజానీకపు బాధామయ గాథలతో సంచలించిన విజయసింహుడి వీరహృదయం భగ్గుమన్నది. బడుగుప్రజల గుండెల్లో పౌరుషాగ్ని రగిలింప జేశాడు. విప్లవ జ్వాలలు రేగినై, నీతికి, అవినీతికీ, స్వార్థానికి త్యాగానికి మధ్య ఆరంభమైన ఆ సంఘర్షణలో ఎన్నోవళ్ళు గగుర్పొడిచే సన్నివేశాలు - కొన్ని గుండెలు మండించే వేదనామయ దృశ్యాలు - కసితో నిప్పులుకక్కే కత్తియుద్ధాల మధ్య మేను మరపించే ప్రేమోదంతాలు - మల్లెమొగ్గలవంటి ముగ్ధకన్యల మనసుల్లో మెరిసే అందమైన ఆలోచనలు - వీటిన్నిటి సమగ్ర స్వరూపమే "విజయసింహ".

తల్లి మాటలకు కట్టుబడి చేజిక్కిన ప్రజా శత్రువును కూడా చంపలేకపోయిన విజయసింహుడు దేశాభ్యుదయాన్నెలా సాధించాడో!

అసహాయ శూరుడైన విజయుణ్ణి ప్రతాప్ తన మాయోపాయంతో ఎలా విచ్చుకత్తుల బోనులో బంధించ గలిగాడో !!!

పశ్చాత్తాపాగ్నితో దహించుకుపోయే మాయాదేవి తన పాపానికి ప్రాయశ్చిత్తమెలా చేసుకున్నదో !!!!

**సకుటుంబంగా వచ్చి చూచి ఆనందించండి.**

## ★ ★ పాటలు ★ ★

పాట నం. 1

రచన : సి. నారాయణరెడ్డి    పాడినవారు : జానకి

అదుగో అదుగో పూదోట
ఎదురై ఆడెను నయ్యాట
రారేమే, రారేమే చెలులారా
ఈరోజు ఆడాలి మనసారా

॥అదుగో అదుగో॥

కొమ్మ కొమ్మలో కోయిల గానం
"కో"యని సాగినది
రెమ్మ రెమ్మలో కమ్మని రాగం
రిమ ఝిమ లాడినది
చిగురులు వేసి, సొగసుగ పూచి
జగమే నిగనగ లాడినది

॥అదుగో అదుగో॥

అల్లనసాగే అందెలు తామే
ఘల్లున మ్రోగినవి
పిల్లగాలిలో ఉల్లము తానే
జిల్లున రేగినది

పరుగులు తీసి పందెము వేసి
పరువము జలజల పారినది

॥అదుగో అదుగో॥

పాట నం. 2

రచన : సి. నారాయణరెడ్డి    పాడినవారు : సుశీల

గుర్రమెక్కి పోతున్న
ఎర్రబుగ్గల చిన్నోడా

కుర్రదాని సంగతేమిరా
దాని కోడెవయసు చూడవేమిరా!

మంచినీళ్ళ బావికాడ
మాటాడాలనుకొంటి
మామిళ్ళ తోటలో
మనసియ్యా లనుకొంటి
ముస్తాబై వుంటి - వస్తావనుకుంటి
చుక్కపొడిచేదాకా-
చూస్తూనే కూసుంటి

॥గుర్రమెక్కి॥

జొన్నకండె లిస్తాను
జుంటి తేనె లిస్తాను
ఎన్నడు వాడిపోని
కన్నెవలపు లిస్తాను
తోడుగ వస్తాను - జోడుగ వస్తాను
నీ నవ్వుకోసం
నా ప్రాణమైన యిస్తాను

॥గుర్రమెక్కి॥

పాట నం. 3

రచన : జి. కృష్ణమూర్తి B. A., పాడినవారు : జానకి

మరి మరి రాదూ
మధురక్షణమూ
ఉందోయి నీముందే
ఆనందించుము

॥మరిమరి॥



గాలివీవన నీకోసం
పూలవాసన నీకోసం
తార తులికే నీకోసం
కోరవలపే నీకోసం
దాచిందీ యీ లోకం
రా -: దోచుకుందము

॥మరిమరి॥

మీటవోయ్ వీణ మ్రోగుతందీ
కోటి స్వరముల తూగుతుందీ
మోటతనమే మానవోయీ
పాట నడుమనే ఆగునోయీ
రంగేళి నా రాజా -
రాగాల సాగుము

॥మరిమరి॥

పాట నం. 4

రచన : దాశరధి పాడినవారు : జానకి

కోటికి ఒక్కడులే నాబావా!
చేతికి చిక్కనులే నాబావా!
తై తై లాడిస్తా - ఎంతో ఊరిస్తా
ఏమేమో చేసేస్తా బలే బలే బలేగా!

॥కోటికి॥

తీయని సన్నాయి పలుకును రేపే
తీరని కోరిక తీరును రేపే
మనసున మల్లెలు నవ్వును రేపే
కిలకిలకిలమని కుషీ కుషీగా

॥కోటికి॥

ముక్కుకు తాడేసీ నాతో నడిపిస్తా
టక్కరి బావను దారికి తెచ్చేస్తా
చెబితే వినకుంటే చెళ్ళున వడ్డిస్తా
వలపులు చిలికిస్తా అలా అలా అలాగా

॥కోటికి॥

పాట నం. 5

రచన : సి. నారాయణరెడ్డి　　పాడినవారు : L. R. ఈశ్వరి

రమ్మన్నావని రాలేదు
పొమ్మన్నావని పోలేను
కలలో ఎందుకు కనపడలేదని
అడగాలనుకున్నాను

కత్తులు విసిరిన చేయి
కండలు తిరిగిన చేయి
మెత్తని పువ్వుల గుత్తులు నాపై
మెల్ల మెల్లగా విసురుతువుంటే
చూడాలనుకున్నాను

॥రమ్మన్నా॥

పచ్చిక పానుపుపైన
విచ్చిన వెన్నెలలోన
ముచ్చటలెన్నో మురిపాలెన్నో
ముద్దు ముద్దుగా తెలుపుతువుంటే
విందామనుకున్నాను

॥రమ్మన్నా॥



పాట నం. 6

రచన :　　పాడినవారు :
సి నారాయణరెడ్డి　　జానకి, పి. బి. శ్రీనివాస్

ఔననవు కాదనవు
మౌనమేలనే చెలి
ఏమను, ఏమనను
ఎదుట నిలిచె జాబిలి

తొందర నడకలు చాలు
కందును నీపాదాలు
ఎదిగిన వలపులు
ఎదలో కదలగ – ఏదో చక్కిలిగిలి

॥ఔననవు॥

సిగ్గుల భరిణవు నీవు
నాచేతికి అందకపోవు
అందము నీ కనువిందులు
సేయగ_ఎందుకులే కౌగిలి

॥ఔననవు॥

పాట నం. 7

రచన : దాశరధి　　పాడినవారు : జానకి, ఈశ్వరి

పండగ చేతము రారమ్మా
మన చిట్టి పుట్టినరోజమ్మా
రేపోమాపో కల్యాణం
రాణి కాగల శుభయోగం

నిన్న మొన్నదాక చిన్నారిరెమ్మ
నేడు నిండైన బంగారు బొమ్మ
వయసు, సొగసూగల చిలకమ్మా

**వాలు చూపులతో బాణాలువేయు**
కొంటినవ్వులతో ప్రాణాలుతీయు
అవునే, అవునే, అది నిజమమ్మా

ఎంత వన్నెలాడివే
ఎంత చిలిపిదానివే
నీదేలే, నీదేలే భాగ్యమూ ॥పండగ॥

కనువిందైన అందాలరాజు
నిను చేపట్టితే బలేమోజు
వారెవా, వారెవా, వారెవాహ్వా!

నీ చెలికాని మనసున మెలిగి
నిమ్మపండంటి పిల్లలు కలిగి
కలిసీ, మెలిసీ, వర్ధిల్లమ్మా

మము మరచిపోదువో
ఇక మురిసిపోదువో
నీదెలే, నీదెలే భాగ్యము ॥పండగ॥

## ★ సాంకేతికవర్గం ★

—*—

| | |
|---|---|
| స్క్రీన్ ప్లే : | బి. వి. ఆచార్య |
| రచన : | "మహారథి" |
| పాటలు : | సి. నారాయణరెడ్డి, దాశరథి, జి. కృష్ణమూర్తి B. A., |
| సంగీతం: | రాజన్, నాగేంద్ర |
| డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫి : | యస్. వెంకటరత్నం |
| ఆపరేటివ్ కెమేరామెన్ : | ఎ. ఆర్. కె. మూర్తి |
| ఎడిటింగ్ : | కె గోవిందస్వామి |
| ఆర్టు : | బి. సి. బాబు |
| మేకప్ : | భద్రయ్య, పీతాంబరం, శివరాం, సాంబశివరావు |
| హెయిర్ స్టయిల్స్ ; | తానారపు భాస్కరరావు రేబారాయ్ |
| దుస్తులు : | కామేశ్వరరావు, వెంకట్రావు తిలకమణి |
| డాన్సు : | చిన్ని, సంపత్ |
| స్టంట్సు : | శివయ్య |
| స్టంటువీరులు : | గణేశ్, రత్నం |
| కో-డైరెక్టర్ : | వైకుంఠం B.A., |
| అసోసియేట్ డైరెక్టర్సు : | యస్.వి.కృష్ణారావు డి. యస్. ప్రకాశరావు, బి. వి. శ్రీనివాస్ |
| కార్టూన్ టైటిల్సు : | యస్. యస్. లాల్ |

స్టిల్సు : "త్రీ స్టార్సు"

సౌండు ఇంజనీర్సు : యం. బి. వాల్కె. మోహనసుందరం. టి. యస్. రంగస్వామి జె సూర్యనారాయణ, యస్. విశ్వనాథం

ప్రాసెసింగ్ : యస్. రంగనాథన్ (విజయా లాబరేటరీ)

ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్సు : యస్. ఆర్. కృష్ణయ్యాంగార్ నరహరి, తోలేటి

## .: సహాయకులు :-

దర్శకత్వం : డి. యస్. బోస్

కెమెరా : యం. ఆర్. కె. మూర్తి. పి. జి. సుదర్శన్ పి. వి. గోపి

సౌండు : మహేంద్రరావు, బాలకృష్ణ యం. వి. శంకర్. జి. రామచంద్రన్

ఆర్టు : వేలాయుధం, లింగప్ప

మేకప్ : రాము. కృష్ణ

ప్రొడక్షన్ : మూర్తి. వెంకటాగ్రిప్, షణ్ముగం ఎన్. యస్. పురుషోత్తం, కృష్ణ. మాణిక్యం

ఎడిటింగ్ : ఎ. మోహన్. యస్. గోపాలరెడ్డి

స్టూడియో : వీనస్ & సత్య

నిర్మాతలు : దర్శకత్వం:

సుందర్‌లాల్ నహతా బి. విఠలాచార్య

డూండీ & S. D. లాల్

డిస్ట్రిబ్యూటర్సు: రాజశ్రీ పిక్చర్స్